క్లుప్తంగా

'స్పందన'కు 15 అర్జీలు

సీతమ్మధార: సీతమ్మధార మండల అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 15 అర్జీలు అందాయి. ప్రజల నుంచి వాటిని తహసీల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ పేర్ల శ్యామ్‌ప్రసాద్ స్వీకరించి పరిశీలించారు. కుల, ఆదాయ, నివాస, కుటుంబ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చేతన్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

'జోన్-5'కు రెండే వినతులు



అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జోన్-5 కమిషనర్ కృష్ణ

కంచరపాలెం: జ్ఞానాపురంలోని జీవీఎంసీ జోన్-5 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి రెండు వినతులే అందాయి. అర్జీదారుల నుంచి వాటిని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ స్వీకరించి పరిశీలించారు. టౌన్ ప్లానింగ్‌కు 01, పబ్లిక్ హెల్త్ విభాగానికి 01 చొప్పున అర్జీలు అందినట్లు జెడ్సీ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్వోలు బాబూరావు, రాజ్యలక్ష్మి, ఇంజినీరింగ్ ఈఈలు శ్రీనివాస్‌రావు, టి.ప్రసన్నరెడ్డి, వాటర్ డీఈ శ్రీనివాసవర్మ, టౌన్ ప్లానింగ్ అధికారి అపరంజిత, పబ్లిక్ హెల్త్ సూపర్‌వైజర్ జనార్దన్, టీపీఆర్వో ఏపీడీ కె.శైలజ, సీడీవో పద్మావతి పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అల్పాహారం



పిల్లలకు గుడ్లు, బ్రెడ్లు అందిస్తున్న వావిలపల్లి ప్రసాద్, నారాయణస్వామి

మద్రిపాలెం: శ్రీసింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య ఆధ్వర్యంలో మాధవధార వుడా కాలనీలోని లవ్ అండ్ కేర్ ఆశ్రమంలో టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ చేతుల మీదుగా అనాథ పిల్లలకు బ్రెడ్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు సనపల నారాయణస్వామి, పాత పట్నం రామ్మోహన్, రవీందర్, జి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు



ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చుతున్న సిబ్బంది

మద్రిపాలెం: మాధవధార బస్‌స్టాప్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మొరాయించింది. సోమవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వాన కురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి నిలిచిపోయింది. సమస్య తెలుసుకున్న జీవీఎంసీ సిబ్బంది వర్షం తగ్గాక మధ్యాహ్నం పనులు మొదలుపెట్టారు. క్రేన్ సహాయంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు పూర్తి చేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

మురళీనగర్: మద్రిపాలెం సెక్షన్ పరిధిలోని మద్రిపాలెం, ఎఫ్‌సీఐ 11 కేవీ ఫీడర్ల నిర్వహణ పనుల నిమిత్తం బుధవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-2 ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మహారాణి వీధి, జ్యోతి నగర్, గౌతమ్ గార్డెన్స్, శివనగర్, హర్షనగర్, ఎఫ్‌సీఐ పార్కు, భాస్కర్ గార్డెన్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

ఉత్సాహంగా పింఛన్ల పంపిణీ

- జోరు వానలోనూ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేత
- జోన్-5లో 96.2 శాతం పూర్తి



14వ వార్డులో పింఛన్ పంపిణీ చేస్తున్న కె.కె.రాజు



51వ వార్డులో వృద్ధులకు పింఛన్ నగదు అందిస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ

సీతమ్మధార: ఉత్తర నియోజకవర్గంలో సోమవారం వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ ఉత్సాహంగా నిర్వహించారు. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నా సరే సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, నాయకులు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు. జీవీఎంసీ 14వ వార్డు ఏఎస్సార్ పార్కు వద్ద లబ్ధిదారులకు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు చేతుల మీదగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సూర్యుడు ఉదయించకముందే అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులు చిందించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల వద్దకు పింఛన్లు అందిస్తున్నారన్నారు. జగనన్న పాలనలో ఎటువంటి బాధలు లేకుండా వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారులంతా సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లుపి.ప్రవీణ, భోగేశ్వరరావు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జీవీఎంసీ జోన్-5లో..

కంచరపాలెం: జీవీఎంసీ జోన్-5 పరిధిలోని 24 వార్డులకు సంబంధించి టీపీఆర్వో ఏపీడీ, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీల నేతృత్వంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ చేసినట్లు జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ తెలిపారు. జోరు వానలో సచివాయల వెల్ఫేర్ కార్యదర్శులు, వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు. జోన్ పరిధిలో మొత్తం 26,154 మందికి సుమారు రూ.7.4 కోట్ల పెన్షన్ నగదు అందించారు. సుమారు 96.2 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేసినట్లు టీపీఆర్వో ఏపీడీ కె.శైలజ తెలిపారు. మంగళవారానికి 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు జెడ్సీ కృష్ణ ఆదేశించారు.

42వ వార్డులో..

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 42వ వార్డు రెల్లి వీధి సచివాలయం(235) పరిధిలోని రైల్వే న్యూకాలనీ తదితర ప్రాంతాల్లో జోరు వానలోనూ వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ అన్సారి, వెల్ఫేర్ సెక్రటరీ వెంకటరమణ, వలంటీర్లు దేవి, చాందినీ, శ్యామ్ తదితరులు పాల్గన్నారు.

51, 53 వార్డుల్లో..

మద్రిపాలెం: జీవీఎంసీ 51వ వార్డులో లబ్ధిదారులకు కార్పొరేటర్, 289 సచివాలయం కన్వీనర్ రెయ్యి వెంకటరమణ పింఛన్లు అందించారు. వలంటీర్లు యశ్వంత్, యమున, కుమారి, లతతో కలిసి వితంతువులు, అవ్వాతాతలు, వృద్ధులకు ఆయన పెన్షన్ సొమ్ము పంపిణీ చేశారు.

- 291 సచివాయలం కన్వీనర్ కరిమిరెడ్డి శ్యామ్, వలంటీర్లు వినోద్, శిరీష, తులసి, కృష్ణమోహన్, అలేఖ్యతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేశారు.
- 53వ వార్డులో 297 సచివాలయ కన్వీనర్ జ్ఞానేష్ లబ్ధిదారుల ఇళ్ల వెళ్లి పింఛన్లు అందజేశారు. కన్వీనర్ జ్యోత్స్న పాల్గొన్నారు. ఒకటో తేదీ వేకువజామునే ఇంటికొచ్చి పెన్షన్ సొమ్ము అందించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.



జోన్-5లో పింఛన్ అందిస్తున్న వలంటీర్



రైల్వే న్యూకాలనీలో పెన్షన్ అందిస్తున్న వలంటీర్లు

సమాచారమ్

ప్రజా సేవలో జోన్-5 అధికారులు

కంచరపాలెం: జీవీఎంసీ జోన్-5 అధికారులు ప్రజలకు సేవలందించేందుకు అందుబాటులో ఉన్నారు. జోన్ పరిధి ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి 40 నుంచి 63 వరకు మొత్తం 24 వార్డులు ఉన్నాయి. సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం అధికారులు పౌర సమాచారం అందిస్తారు. జోన్ పరిధిలో సమస్యలు, సందేహాలపై ఫిర్యాదులు చేయడానికి, ఏదైనా ఉపయోగకర సమాచారం తెలుసుకోవడానికి కింద పేర్కొన్న అధికారుల నంబర్లకు కాల్ చేయవచ్చు. జ్ఞానాపురంలోని జోనల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో జోన్ ప్రజలు తమ సమస్యలపై అధికారులకు నేరుగా వినతిపత్రాలు అందజేయవచ్చు.



జ్ఞానాపురంలోని జోన్-5 కార్యాలయం

జీవీఎంసీ జోన్-5 అధికారుల వివరాలు

అధికారి పేరు	బాధ్యత	ఫోన్ నంబర్
ఆర్.జి.వి.కృష్ణ	జోనల్ కమిషనర్(జెడ్సీ) ప్రథమ అప్పిలేట్ అధికారి	97050 86888
టి.ఎస్.ఎస్.రాజు	సూపరింటెండెంట్-1 (రెవెన్యూ, ఇంజినీరింగ్, ఎస్టాబ్లిష్‌మెంట్)	99481 25699
ఆర్.వి.రమణ	సూపరింటెండెంట్-2 (టౌన్‌ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, యూసీడీ)	99897 84585
ఎ.శ్రీనివాస్	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్-1(ఉత్తర)	99480 78507
టి.ప్రసన్నరెడ్డి	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్-2(పశ్చిమ)	79979 54406
డాక్టర్ ఎ.రాజేష్	పబ్లిక్ హెల్త్ (అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్)	99480 95520
ఐ.వి.రమణమూర్తి	అసిస్టెంట్ సిటీ ప్లానర్ డీమ్డ్ పీఐవో	81878 99199
శ్రీలక్ష్మి	టౌన్ ప్లానింగ్ టీపీవో	70932 87310
కె.పద్మావతి	ఏపీడీ(యూసీడీ)	97013 85284
ఆర్.బాబూరావు	రెవెన్యూ కమిషనర్	98481 70067

విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

25 మందికి జరిమానా

మద్రిపాలెం: కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు మూడు రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని పట్టుకున్నారు. కంచరపాలెం మెట్టు, బర్మా జంక్షన్, తాటిచెట్లపాలెం, ఎన్ఎస్‌టీఎల్ ప్రాంతాల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 25 మందిని పట్టుకుని వారి వాహనాలను సీజ్ చేసి, వారిని సోమవారం మూడో స్పెషల్ మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు తెలిపారు. వారికి రూ.51 వేలు జరిమానా విధించారని చెప్పారు. ప్రతి రోజూ వేరు వేరు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన నేడు

డాబాగార్డెన్స్: బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు జరిగే ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. భక్తులు యూనియన్ బ్యాంక్ అకౌంట్ నంబర్ 060810011006681 టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081కు ఆన్‌లైన్ పేమెంట్ చేసి, పేరు, గోత్రం తెలిపితే వారి పేరిట పూజ చేస్తారు. వివరాలకు 0891-2711725, 2566514 నంబర్లలో సంప్రదించవచ్చు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

మద్రిపాలెం: మే డే సందర్భంగా సోమవారం మద్రిపాలెం రామాలయంలో కార్మికులతో జీవీఎంసీ 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ సమావేశమయ్యారు. పలు విషయాలను ఆయన దృష్టికి కార్మికులు తీసుకెళ్లారు. ప్రధానంగా వార్డులో 300 మంది కార్మికులు ఉన్నారని, వారికి ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేటర్ స్పందించి అధికారులు, నాయకుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు ఆయన మే డే శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గుజ్జు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ బర్కత్ అలీ

పారిశుధ్య కార్మికులకు వితరణ

మురళీనగర్: స్థానిక మహిళా వాకార్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మురళీనగర్‌లో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవధార, మురళీనగర్ పరిసర ప్రాంతాలకు చెందిన 30 మంది పారిశుధ్య కార్మికులకు ఎండ నుంచి రక్షణకు టోపీలు, అరటిపళ్లను వాకర్స్ డిస్ట్రిక్ట్-101 గవర్నర్ ఉప్పలపాటి శుభ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు ఎం.శేషామణి, కార్యదర్శి ఎస్.పుష్పలత, పూర్వ అధ్యక్షురాలు కె.మాధవి, ఉపాధ్యక్షులు లీలానాయుడు, వరలక్ష్మి, కోశాధికారి సీహెచ్ లక్ష్మి, కేబినెట్ సెక్రటరీ సీహెచ్ జ్యోతి, ఎస్.పూర్ణిమ, ఎం.మహాలక్ష్మి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా మే డే

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 26వ వార్డు అక్కయ్యపాలెం జగ్గారావు బ్రిడ్జి భవనం వద్ద సోమవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మే డే జెండా వందనం చేశారు. ముఖ్య అతిథి ఏఐటీయూసీ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కె.సత్తిబాబు మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికులంతా ఒక్క తాటిపైకి వచ్చి పోరాటాలు చేయాలన్నారు. రాబోయే రెండేళ్లకు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. కమిటీ ప్రెసిడెంట్‌గా ఎన్.రాము, సెక్రటరీగా కె.ఈశ్వరరావు, ట్రెజరర్‌గా కె.చిన్నారావు నియామకమయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముక్కా శ్రావణి, టీడీపీ వార్డు అధ్యక్షుడు ముక్కా కిషోర్‌కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్రావణి, ఏఐటీయూసీ నాయకులు

సేవా కార్యక్రమాలతో వేడుకలు



పేదలకు నిత్యావసర సరకులు అందిస్తున్న మేయర్ హరివెంకటకుమారి



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కె.కె.రాజు

ఘనంగా వైవీ సుబ్బారెడ్డి జన్మదినం

సీతమ్మధార: టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటూ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేసిన సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో 2024 ఎన్నికల్లో విశాఖ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ తమ పార్టీ అభ్యర్థుల విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనోకు, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపల్లి గోవింద్, బర్కత్ అలీ, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, కంటిపాము కామేశ్వరి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని, శశికళ, కో-ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి.బాబా, యువజన విభాగం నాయకుడు సునీల్, పార్టీ వార్డు అధ్యక్షులు నీలి రవి, గుజ్జు వెంకటరెడ్డి, పీలా వెంకటలక్ష్మి, రత్నాకర్, పేడాడ రమణికుమారి, రాష్ట్ర డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

24వ వార్డులో పండ్ల పంపిణీ

24వ వార్డు నక్కవానిపాలెంలో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

800 మందికి నిత్యావసర సరకులు

వైఎస్సార్‌సీపీ నాయకుడు మేరువ గణేష్ ఆధ్వర్యంలో సీతమ్మధార అల్లూరి సీతారామరాజు జంక్షన్‌లో వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి చేతుల మీదుగా 800 మంది పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, జీసీసీ చైర్‌పర్సన్ డా.శోభస్వాతిరాణి, నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాత, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్, పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

వానప్రస్థ వృద్ధాశ్రమంలో అన్నదానం

మద్రిపాలెం: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డి గార్డెన్స్‌లోని వానప్రస్థ వృద్ధాశ్రమంలో వైవీ సుబ్బారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు అన్నదానం చేశారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, రెయ్యి వెంకటరమణ, పార్టీ 48వ వార్డు ఇన్‌చార్జి నీలి రవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

53వ వార్డులో..

53వ వార్డు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి కార్పొరేటర్ బర్కత్ అలీ, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గుజ్జు వెంకటరెడ్డి కేక్ కట్‌చేసి వైవీ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రామారావు, పాత్రో, షేక్ బాబ్జి, జ్ఞానేష్, యూనీస్, సత్య, చిన్న, నజీర్, జ్యోత్స్న, జయలక్ష్మి, అలి, సోను తదితరులు పాల్గొన్నారు.



నక్కవానిపాలెంలో పండ్లు అందజేస్తున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి



వృద్ధులకు అన్నం వడ్డిస్తున్న కె.కె.రాజు తదితరులు

కళాసేవకుడు నారాయణరావుకు స్వర నివాళి



నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అతిథులు, కళాకారులు

తాటిచెట్లపాలెం: వైశాఖి మ్యూజికల్ ఎంటర్‌టైనర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, గాయకుడు, లెక్చరర్ వీరగంట నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో స్వర నీరాజనం పేరిట సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి విశాఖ కళా సంఘాల గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు, ఏసీటీవో నాగేశ్వరావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు కళాకారులు, గాయకులు సినీ గీతాలు పాడి అలరించారు. పలువురు వక్తలు నారాయణరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళారంగ ప్రతినిధులు సిహెచ్.సత్యనారాయణ, చెన్నా తిరుమలరావు, ఫణిస్వామి, ఎంవీ రాజశేఖర్, సన్ మూర్తి, వెంకటేష్ మాస్టర్, ఉషా చీరాల, వి.సుశీల, వంశీకృష్ణ, శరత్ చంద్ర, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఆదర్శం జేసీఐ

తాటిచెట్లపాలెం: సేవా కార్యక్రమాల నిర్వహణలో జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్(జేసీఐ) సంస్థ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని సంస్థ నూతన అధ్యక్షురాలు రోహితా ఆర్జీ తెలిపారు. రైల్వే న్యూకాలనీలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సోమవారం సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త కార్యవర్గం ఏడాది పాటు కొనసాగుతుందని చెప్పారు. సేవా కార్యక్రమాలపై ఆసక్తి గల యువత జేసీఐలో చేరడానికి ముందుకొస్తున్నారన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్థ జోన్ కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ జేసీఐ ఆధ్వర్యంలో ఏటా పలు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ వ్యాపారాల ద్వారా కోటి రూపాయల ఫండ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. పలు అంశాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జేసీఐ జోన్ ఉపాధ్యక్షుడు జీఎస్ఎన్ వర్మ, ప్రత్యేక అతిథి రాజేష్‌కుమార్, కార్యదర్శి సింధుజా, కోశాధికారి శివ, కృష్ణకుమారి, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీఐ నూతన అధ్యక్షురాలు రోహితా ఆర్జీ

ఊర్వశి జంక్షన్‌లో ఆటోస్టాండ్ ప్రారంభం

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు ఊర్వశి జంక్షన్ జాతీయ రహదారిలో గణపతి దుర్గా సుబ్రహ్మణ్యం స్వామి ఆటోస్టాండ్‌ను సోమవారం నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ప్రారంభించారు. ఆటో కార్మికులకు ఆయన మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, రెయ్యి వెంకటరమణ, పార్టీ వార్డు ఇన్‌చార్జి నీలి రవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, ఆటోస్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.



ఆటోస్టాండ్ ప్రారంభంలో కె.కె.రాజు, పార్టీ నాయకులు, స్టాండ్ సభ్యులు

14న క్రీస్తు రక్షకుని యాత్రా మహోత్సవం

డాబాగార్డెన్స్: జ్ఞానాపురం రక్షణగిరి పుణ్యక్షేత్రంలో ఈ నెల 14న క్రీస్తు రక్షకుని యాత్రా మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆర్‌సీఎం విశాఖ అగ్రపీఠాధిపతి డాక్టర్ మల్లవరపు ప్రకాష్ తెలిపారు. సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాల సమీపాన గల పునీత ఆంథోనీ దేవాలయం ఆవరణ బిషప్ హౌస్‌లో కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986 నుంచి ఈ పండగ ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ నెల 5 నుంచి 13 వరకు ప్రతి రోజూ సాయంత్రం 5 గంటలకు దివ్యబలిపూజ జరుగుతుందని చెప్పారు. పూజా కార్యక్రమాలను ఉత్తరాంధ్ర జిల్లాలోని చర్చ్ ఫాదర్లు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీపీసీ సభ్యులు బూర శేషుబాబు, ఆదిరెడ్డి చార్లీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌధ ఆడిటోరియంలో రక్తదాన శిబిరం

అల్లిపురం: రక్తదానం ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణదానమని ఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎల్.మహేంద్రనాథ్ అన్నారు. మే డే సందర్భంగా విద్యుత్ సౌధలోని ఆడిటోరియంలో సోమవారం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. విద్యుత్ కార్మికులు రక్తదానం చేశారు.